News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :361 | ఖమ్మం | మంగళవారం ఫిబ్రవరి 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# ఏఐని చూసి భయపడకండి

- దానిపై పట్టు సాధించండి..
- మొబైళ్లకు బానిసలుగా మారొద్దు
- 'పరీక్షా పే చర్చా'లో విద్యార్థులకు
- ప్రధాని మోదీ సూచన

దిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)ను చూసి భయపడాల్సిన అవసరం లేదని, ఆ సాంకేతికతతో నైపుణ్యాలను పెంచుకోవాలని విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. 'పరీక్షా పే చర్చా' రెండో ఎపిసోడ్‌లో భాగంగా సోమవారం ఆయన వివిధ రాష్ట్రాల విద్యార్థులతో సంభాషించారు.

- మిగతా2లో




## ప్రచార హోరుకు

# ఫుల్ స్టాప్



### ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- సోషల్ మీడియా,
- మొబైల్ ఫోన్లూ సైలెంటే
- మూగబోయిన మైకులు..
- చివరి రోజు ప్రధాన పార్టీల నేతల సుడిగాలి పర్యటనలు
- 116 మున్సిపల్, ఏడు కార్పొరేషన్లలో రేపే పోలింగ్
- 2982 వార్డుల్లో;12,930 మంది పోటీ
- 52.50 లక్షల మంది ఓటర్లు
- 8203 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఎన్నికలకు సన్నద్ధమైన అధికార యంత్రాంగం

తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్గా భావిస్తున్నాయి. అగ్రనేతలపర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉ శీది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా,

- మిగతా2లో



# ట్రంప్ బెదిరింపులు..

## 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరాన్‌కు చేరువలో అమెరికా తన యుద్ధ నౌకలను మోహరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ( 37 ఏళ్ల సంప్రదాయానికి బ్రేక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

- మిగతా2లో



# బ్రిటన్‌లో రాజకీయ సంక్షోభం

- స్టార్మర్‌కు పదవీ గండం
- పార్టీ నేతల శరణు కోరిన ప్రధాని
- ఎప్‌స్టీన్ ఫైళ్ల కలకలం

- మిగతా2లో

# డిజిటల్ అరెస్టులు బందిపోటు దోపిడీలే





దిల్లీ: దేశంలో డిజిటల్ మోసాల ద్వారా రూ.54వేల కోట్లకు పైగా సొమ్ము దోపిడీకి గురికావడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇవి ముమ్మాటికీ 'భారీ చోరీలు/బందిపోటు దోపిడీలే'నని వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసులను ఎదుర్కోవడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికాం శాఖలతో సంప్రదించి

- మిగతా2లో

# కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో పాలన

- బంగారు తెలంగాణ భాజపాతోనే సాధ్యం
- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు తెలంగాణ రాష్ట్రానికి పట్టిన రాహు కేతువులని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్, భారాస గ్రహణం నుంచి బయటపడి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుకోవాలంటే

- మిగతా2లో



# లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం

- రాహుల్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆగ్రహం
- 103 మంది సభ్యుల సంతకాల సేకరణ
- సభాపతితో విపక్ష నేత భేటీ..

దిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు రంగం సిద్ధం చేస్తున్నాయి. ఇప్పటికే 103 మంది ఎంపీల సంతకాలు సేకరించినట్లు సమాచారం. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో ఈ డిమాండును విపక్షాలు తెరపైకి తీసుకువస్తున్నాయి. రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో.. తృణమూల్, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీలు పాల్గొని ఈ నిర్ణయానికి వచ్చాయి. లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు దీనిని ఎప్పుడు సమర్పించాలో మంగళవారం నిర్ణయిస్తారు. పార్లమెంటు హౌస్‌లో భేటీ అయిన కాంగ్రెస్ నేతలు

- మిగతా2లో



## సింగరేణిని రక్షించేది

# భాజపా మాత్రమే

సింగరేణి సంస్థ అప్పుల ఊబిలో విలవిలాడుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోదావరిఖనిలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

"బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణకు అన్యాయం చేశాయి. రామగుండం ప్రాంత అభివృద్ధి కోసం గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఇక్కడ ఎరువుల కర్మాగారం, పవర్ ప్రాజెక్టు తెచ్చింది భాజపా. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు పెడుతుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రామగుండంలో భాజపాను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం.

- మిగతా2లో

## అభివృద్ధి బాధ్యత నాదే..

# ఆశీర్వదించండి

- పాలన బేరీజు వేసి మంచి నిర్ణయం తీసుకోండి
- భారాసకు ఓట్లడిగే అర్హతే లేదు - గల్లీ ఎన్నికలతో మోదీకి ఏం సంబంధం?
- జనగణన అయ్యే వరకు జిల్లాల సరిహద్దులు మార్చవద్దని కేంద్రం ఆదేశాలున్నాయి
- ప్రతి మున్సిపాలిటీకి మాస్టర్‌ప్లాన్ తెస్తాం

- మిగతా2లో



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తికి మున్సిపల్ ఎన్నికల్లో భారాస టికెట్ ఇచ్చింది. మేం బీసీలకు పార్టీపరంగా 61 శాతం టికెట్లు ఇచ్చాం. ఇదీ మా నిబద్ధత. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపా, భారాసల మధ్య త్రిముఖ పోరు జరుగుతోంది. ఎవరు అభివృద్ధి చేయగలరో ఆలోచించండి. అవసరమైనప్పుడు కేంద్రంపై కొట్లాడటానికి ఈ ప్రభుత్వానికి బేషజాలు లేవు. భారాసలా చీకటి ఒప్పందాలు, కేంద్రంతో కుమ్మక్కవ్వాల్సిన అవసరం మాకు లేదు. సీఎం రేవంత్




## కేసీఆర్‌ను తిట్టినోళ్లు

# ఎక్కడ దాక్కున్నా వదలం

- అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు: కేటీఆర్
- రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదన్న కేటీఆర్
- కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
- రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య

- మిగతా2లో

# ప్రచార హోరుకు ఫుల్ స్టాప్

- మొదటి పేజి తరువాయి

26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉ ండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్సును సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (భీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సును భద్రపరచడానికి 137 స్టాం+–రగ్ రూమ్లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపుబలగాలను మోహరించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో పాలన

-మొదటిపేజీ తరువాయి

భాజపాకు అధికారం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలను కోరారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం పుర ఎన్నికల ప్రచారం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. “ధనిక రాష్ట్రం తెలంగాణను భారాస అప్పులపాలయ్యేలా చేసింది. అప్పుల్లో ఉన్నా సరే రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలా అని కాంగ్రెస్ ఆలోచిస్తోంది. ఇదంతా చాలదన్నట్లు
ఆ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం, భాజపా నేతలపై రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శలో అర్థం లేదు. గత పన్నెండు సంవత్సరాల్లో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చింది. మేం ఇచ్చే నిధులతోనే ప్రస్తుతం తెలంగాణలో పాలన సాగుతోంది’ అని రామచందర్‌రావు అన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే తెలంగాణ మొత్తం ప్రగతి సాధించినట్లు కాదని, గత బడ్జెట్‌లో నిజామాబాద్ జిల్లాకు ఏం కేటాయించారని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. సమావేశంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్‌పటేల్ కులాచారి పాల్గొన్నారు.

**ప్రజలను రెచ్చగొట్టే మతతత్వ పార్టీ కాంగ్రెస్సే**

“గతంలో నిర్మల్ వచ్చిన ఓ ఎంఐఎం నేత.. పోలీసులు పక్కకు తప్పుకొని.. 15 నిమిషాలు సమయం ఇవ్వండి. మిగతాదంతా మేం చూసుకుంటాం.. అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్సే ముస్లిం, ముస్లిమే కాంగ్రెస్ అంటున్నారు. మతాలను రెచ్చగొట్టి, ప్రజల మధ్య విభేదాలు- విధ్వంసం సృష్టించాలనుకుంటున్నారు. కాంగ్రెస్సే నిజమైన మతతత్వ పార్టీ” అని రామచందర్‌రావు విమర్శించారు. పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిర్మల్ వచ్చిన ఆయన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. గతంలో భారాసతో పొత్తు పెట్టుకున్న మజ్లిస్, ఇప్పుడు కాంగ్రెస్ పంచన చేరిందని, ఆ రెండు పార్టీలకు మధ్యవర్తిగా మారిందని దుయ్యబట్టారు. భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, నిర్మల్ జిల్లా ఎన్నికల ఇన్‌ఛార్జి బస్వపురం లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్‌లో రాజకీయ సంక్షోభం

లండన్: రాజకీయ అనిశ్చితికి మారుపేరైన బ్రిటన్‌లో మళ్లీ సంక్షోభం తలెత్తింది. లైంగిక నేరాల నిందితుడు ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్న పార్టీ సీనియర్ నేత మాండెల్సన్‌ను అమెరికాలో రాయబారిగా నియమించిన ప్రధాని కీర్ స్టార్మర్ పదవీ గండాన్ని ఎదుర్కొంటున్నారు. దీంతో ఆయన పార్టీ ఎంపీల శరణు కోరారు. ప్రధానిగా స్టార్మర్ బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నరే అయింది. ఎప్‌స్టీన్ ఫైళ్ల వ్యవహారం వెలుగులోకి రాగానే మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించినా స్టార్మర్‌పై విమర్శల దాడి ఆగలేదు. ఆదివారం ప్రధాని చీఫ్ ఆఫ్ స్టాఫ్ మోర్గాన్ మెక్ స్వీనీ రాజీనామా చేసినా, బాధ్యతంతా తనదేనని అంగీకరించినా ముప్పు తొలగిపోలేదు. క్రమంగా ఆయన లేబర్ పార్టీ ఎంపీల మద్దతును కోల్పోతున్నారు. దీంతో ఆయన ఎంపీలతో రహస్యంగా సమావేశమవుతున్నారు. మాండెల్సన్‌ను అమెరికా రాయబారిగా నియమించినందుకు గత వారం స్టార్మర్ క్షమాపణలు చెప్పారు. తాను అతడి అబద్ధాలను నమ్మానని ఆవేదన వ్యక్తం చేశారు. మాండెల్సన్ నియామకానికి సంబంధించిన పత్రాలను విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై ఆయన అబద్ధాలు చెప్పారనే ఆరోపణలొస్తున్నాయి.

**పోలీసుల దర్యాప్తు**

15 ఏళ్ల కిందట సున్నితమైన ప్రభుత్వ సమాచారాన్ని ఎప్‌స్టీన్ అందజేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాండెల్సన్‌పై పోలీసు దర్యాప్తు జరుగుతోంది. ఇది నిరూపితమైతే ఆయనకు జీవిత ఖైదు పడే అవకాశముంది. అయితే మాండెల్సన్‌పై ఎటువంటి లైంగిక దాడుల ఆరోపణలు రాలేదు. దీంతో ఆయనను అరెస్టు చేయలేదు. అభియోగాలను మోపలేదు.

**ప్రకంపనలతో స్వీనీ రాజీనామా**

2020లో లేబర్ పార్టీ నేతగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి స్టార్మర్‌కు అత్యంత సన్నిహిత సహచరుడిగా మెక్ స్వీనీ ఉన్నారు. 2024 జులైలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఘన విజయంలో ఆయన పాత్ర ఎంతో ఉంది. ఆ తర్వాత ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాలవల్ల పార్టీ ప్రతిష్ఠ మసకబారింది.

**ప్రధానికి కొంత సమయం!**

మెక్ స్వీనీ రాజీనామా చేయడంతో ప్రధాని స్టార్మర్‌కు కొంత సమయం లభించవచ్చని లేబర్ పార్టీ నాయకులు కొందరు చెబుతున్నారు. ఈలోగా ఆయన పార్టీ నేతల్లో విశ్వాసాన్ని ప్రోది చేసుకునే అవకాశముందని అభిప్రాయపడ్డారు. మెక్ స్వీనీ విభజన రాజకీయాలు చేసేవారని, ఆయన వైదొలగడంతో పార్టీని మళ్లీ గాడిలో పెట్టడానికి అవకాశం లభించిందని సీనియర్ చట్టసభ సభ్యులు ఎమిలీ థార్న్‌బెర్రీ పేర్కొన్నారు. స్టార్మర్ మంచి నేతేనని, ఆయన బలమైన, స్పష్టత కలిగిన నాయకుడని ఆమె తెలిపారు. స్వీనీ రాజీనామాతో స్టార్మర్ బలహీనపడతారని మరికొంత మంది నేతలు అభిప్రాయపడుతున్నారు.

# సింగరేణిని రక్షించేది భాజపా మాత్రమే

- మొదటి పేజి తరువాయి

రూ.20వేల కోట్లతో ఎన్టీపీసీని విస్తరిస్తాం. సింగరేణిని రక్షించుకోకపోతే మూతపడే ప్రమాదముంది. కార్మికుల శ్రమను ప్రభుత్వం దోచుకుంటోంది. తెలంగాణలో కారు పంక్చర్ అయింది. ఆ పార్టీలో ఉన్న నాయకులు తలో దారి చూసుకున్నారు. బీఆర్ఎస్‌లో జరిగిన అవినీతిపై కేసీఆర్ కుమార్తె కవిత కూడా చెబుతున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా?కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదు. రౌడీయిజం, గూండాయిజంపై ఆ పార్టీ బతుకుతోంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సింగరేణిని రక్షించేది భాజపా మాత్రమే. కోల్‌బెల్ట్ ప్రాంతంలో కాషాయ జెండా ఎగిరితేనే సింగరేణికి మనుగడ ఉంటుంది. గతంలో బీఆర్ఎస్‌కు చెప్పిన విధంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి. ఈ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి” అని కిషన్‌రెడ్డి కోరారు.

# లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం

-మొదటిపేజీ తరువాయి

మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, జైరాం రమేశ్,
శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్, డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ తదితరులు

**..వీటిపై మాట్లాడనివ్వండి**

రాహుల్, మరికొందరు విపక్ష ఎంపీలు సోమవారం ఓం బిర్లాతో సమావేశమయ్యారు. సభలో ప్రతిష్టంభన తొలగింపుపై చర్చించారు. రాహుల్ తాను లేవనెత్తదలచిన అంశాలను వివరించారు. వాటిపై మాట్లాడనిస్తే చర్చకు సిద్ధమేనని చెప్పారు. రాహుల్ వెంట వెళ్లిన విపక్ష నేతల్లో టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, డీఎంకే నేత టి.ఆర్.బాలు, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఉన్నారు. వారు వేర్వేరు అంశాలను లేవనెత్తారు. ప్రభుత్వంతో మాట్లాడి చెబుతానని స్పీకర్ వారికి తెలిపారు. రాహుల్ ఒక్కరే మాట్లాడి మిగిలినవారికి అవకాశం కల్పించకపోతే కుదరదని ప్రభుత్వం పేర్కొంటోంది. ఎంపీల నుంచి ప్రధానికి ముప్పు ఉన్నట్లయితే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాహుల్ విలేకరులకు చెప్పారు. తాను సభలో ఏం చెబుతానోననే భయంలో ప్రధాని ఉన్నారని, నిజాన్ని ఎదుర్కొనే ధైర్యం ఆయనకు లేదని ఎద్దేవా చేశారు. నరవణె పుస్తకాన్ని తాను ఇస్తానని మోదీ భయపడిపోతున్నారని చెప్పారు.

**‘స్పీకర్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు’**

స్పీకర్‌పై అధికారపార్టీ ఒత్తిడి ఉందని, ఆయన సొంత నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆరోపించారు. ఆయనను ఉద్దేశించి ఈ మేరకు లేఖ రాశారు. “సభకు ప్రధాని మోదీ గైర్హాజరు కావడాన్ని సమర్థించే క్రమంలో, మీరు అధికార పార్టీ ఒత్తిడి మేరకు మాపై నిరాధార ఆరోపణలు చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే మమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. సభకు నిష్పక్షపాత సంరక్షకుడిగా మీరు వ్యవహరించాలి” అని వారు ఓం బిర్లాను కోరారు. లేఖపై ప్రియాంకా గాంధీ సహా పలువురు సంతకాలు చేశారు.

ఆ పదవిపై గౌరవం ఉంది

## అభివృద్ధి బాధ్యత నాదే.. ఆశీర్వదించండి

‘పన్నెండేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా తెలంగాణకు చేసిందేమీ లేదు.. పదేళ్ల భారాస పాలనంతా అవినీతిమయం.. రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. వీటన్నింటినీ బేరీజు వేసి సమాజానికి ఏది మేలు చేస్తుందనేది ఆలోచించి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలి’ అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి పురపాలక సంఘం అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ తయారు చేయించి వచ్చే మూడేళ్లలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ముఖ్యమంత్రిగా, పురపాలకశాఖ మంత్రిగా ఈ బాధ్యతను తీసుకుంటానని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో, అనంతరం చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడారు. “సంపూర్ణంగా మాకు సహకరించి ఆశీర్వదిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తాం. వచ్చే మూడేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది.. ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం రెండోసారి గెలుస్తుంది. మోదీని చూసి ఓటువేయాలని భాజపా వాళ్లు అడుగుతున్నారు. ఈ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సమస్య వస్తే తీర్చాల్సింది రాష్ట్ర ప్రభుత్వం కాదా? ఓట్లు వేయించుకుని సీట్లు తెచ్చుకోవడం తప్ప తెలంగాణకు భాజపా ఇచ్చింది ఏమీ లేదు. రాష్ట్రంలో ప్రస్తుత సమస్యలకు ప్రధాన కారణం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు కాదా? మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. నైతికతకు దూరంగా ఉన్న భారాసకు అసలు ఓటు అడిగే అర్హతే లేదు. మొక్కను కూడా మొలవనీయకూడదంటే యాసిడ్ పోసి కడుగుతారు. అలా భారాసని యాసిడ్ పోసి కడిగితే గానీ తెలంగాణ సమాజం దుర్భర పరిస్థితి నుంచి బయటపడదు.

**భారాస వాళ్లు నెగ్గితే అభివృద్ధికి సహకరిస్తారా?**

మున్సిపల్ ఎన్నికల్లో భారాస వాళ్లు అక్కడక్కడా నెగ్గితే అభివృద్ధికి సహకరిస్తారా? అహంకారం, విషం, విద్వేషపూరిత ప్రసంగాలతో రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారు. పెద్దపెద్ద చదువులు చదివినవారు మాట్లాడే మాటలేనా అవి? కేసీఆర్ క్యాబినెట్ ర్యాంకుతో ప్రతిపక్ష నేత హోదాలో ప్రభుత్వం నుంచి అన్ని వసతులు పొందుతూ శాసనసభలో ఒక్క సమస్యపైనా మాట్లాడలేదు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు ఓటు వేస్తే గెలిచిన వాళ్లు కూడా కేసీఆర్ మాదిరిగా బయటికి వస్తారా?

## కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నావదలం

అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే ‘లాగులో తొండలు విడిచిపెడుతా‘, ‘గుడ్లు పీకి గోటీలు ఆడుతా‘, ‘పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా‘ అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. “నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు“ అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

# డిజిటల్ అరెస్టులు బందిపోటు దోపిడీలే

-మొదటిపేజీ తరువాయి

ఒక పకడ్బందీ ‘ప్రామాణిక నిర్వహణ విధానం’ (ఎస్ఓపీ) రూపొందించాలని సోమవారం కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన ధర్మాసనం సుమోటోగా ఈ కేసు విచారణను చేపట్టింది. డిజిటల్ అరెస్టు మోసాలు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల లేదా నేరగాళ్లతో కుమ్మక్కు కావడం వల్ల జరుగుతుండొచ్చని ధర్మాసనం అనుమానం వ్యక్తం చేసింది. 2021 ఏప్రిల్ నుంచి 2025 నవంబరు మధ్య మన దేశంలో రూ.52వేల కోట్లకు పైగా సైబర్ మోసాలు జరిగినట్లు హోంశాఖ నివేదిక పేర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ ..‘అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కంటే ఇది చాలా ఎక్కువ’ అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

## ట్రంప్ బెదిరింపులు..

### 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్..

-మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరి 8న ఎయిర్‌ఫోర్స్ కమాండర్లతో ఏటా ఆయన భేటీ అవుతుంటారు. ఈసారి ఆ సమావేశంలో ఆయన పాల్గొనలేదని ఇరాన్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. 1989లో సుప్రీంలీడర్‌గా బాధ్యతలు అందుకున్న దగ్గరినుంచి చివరకు కరోనా సమయంలో కూడా ఈ వార్షిక సమావేశాన్ని ఆయన మిస్ చేయకపోవడం గమనార్హం. 1979లో ఫిబ్రవరి 8న పహ్లావీ పాలకులకు వ్యతిరేకంగా రుహోల్లా ఖొమేనీకి వాయుసేన అధికారులు విధేయత ప్రకటించారు. దాంతో గత నాలుగు దశాబ్దాలుగా ఆ రోజుకు గుర్తుగా ఎయిర్‌ఫోర్స్ అధికారులు సుప్రీం లీడర్‌తో సమావేశం అవుతుంటారు. ఇదిలాఉంటే.. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తమ సైనిక మోహరింపులు పెంచుతోంది. ఆ దేశం వైపు తమ నౌకాదళం కదులుతోందని, అది అక్కడికి చేరుకున్న తర్వాత ఎలా పనిచేస్తుందో చూద్దామంటూ ట్రంప్ హెచ్చరికలు కొనసాగుతున్నాయి. అమెరికా తమపై దాడికి పాల్పడితే అది పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఒకవైపు రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతుండగా.. మరోవైపు ఒమన్ వేదికగా పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అణు కార్యక్రమంపై భవిష్యత్ సంప్రదింపులకు బాటలు వేసేందుకే ఇరు దేశాలు ఈ చర్చల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

## ఏఐని చూసి భయపడకండి

-మొదటిపేజీ తరువాయి

“కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. కంప్యూటర్లు వచ్చినప్పుడు ఏదో జరగనుందన్న చర్చ జరిగింది. ఇలాంటి భయాలు వీడండి. కొందరు చిన్నారులు మొబైళ్లకు బానిసలుగా మారుతున్నారు. స్మార్ట్‌ఫోన్ లేకపోతే తిండి కూడా తినడం లేదు. ఇది సరైన పద్ధతి కాదు. సాంకేతికతను నైపుణ్యాలు పెంచుకోవడానికి వినియోగించుకోవాలి” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మోదీ సమాధానం చెప్పారు.

**మంచి నాయకుడి లక్షణాలేంటి?**

మోదీ: నాయకుడిగా ఎదగాలంటే ఎవరూ సాహసించని పనులు చేయాలి. నాయకుడు అంటే ఎన్నికల్లో పోటీ చేయడం, పార్టీలు పెట్టడం కాదు. మీ అభిప్రాయాలను పదిమందికి అర్థమయ్యేలా చెప్పగలగాలి.

**స్టార్టప్ ఎలా ప్రారంభించాలి?**

స్టార్టప్‌నకు వయసుతో సంబంధం లేదు. విద్యార్థి దశలోనూ ప్రారంభించొచ్చు. ఇందుకోసం మీరు ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయండి. పారిశ్రామికవేత్తలను కలవండి. మీ ఆలోచనలు వారితో పంచుకోండి. ఆ ప్రయాణంలో మీకు ఎన్నో విషయాలు తెలుస్తాయి. అవి మీకు ఉపయోగపడతాయి.

**పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి?**

మంచి విద్యార్థిగా మారాలంటే సబ్జెక్టుపై పట్టు సాధించాలి. గొప్ప క్రీడాకారుడు నిరంతరం సాధన చేస్తాడు. పడతాడు.. లేస్తాడు.. విజయం సాధిస్తాడు. చదువూ అంతే. సాధన కీలకం.

**క్రమశిక్షణ, ప్రేరణ.. ఏది ముఖ్యం?**

రెండూ ముఖ్యమే. క్రమశిక్షణ లేకపోతే స్ఫూర్తి ఎంత ఉన్నా ఫలితం శూన్యం.

## ప్రచారంలో దూసుకుపోతున్న కొండపల్లి సరిత గణేష్ ..

- వార్డు ప్రజల నుంచి ప్రచారానికి భారీ స్పందన...
- కాంగ్రెస్ గెలిచే స్థానాలలో ఈ స్థానానిదే అగ్రస్థానం



**సికె న్యూస్ ప్రతినిధి** :ఇల్లందు మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా 23వ వార్డులో.. వార్డు కాని వార్డులోకి వచ్చారు .. ఏం చేస్తారు లే.. అనుకున్నారు.. కానీ చాప కింద నీరులా మొదలయ్యాడు.. ఇప్పుడు ఏకంగా పొంగుతున్న యేరులా మారారు .. పట్టణంలోని 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని కొండపల్లి సరిత దూకుడు ఇది. ఒక్క క్షణం కూడా విరామం లేకుండా ఇంటింటికి వెళుతూ, ప్రతి ఓటరును ప్రేమగా పలకరిస్తూ ముందుకు సాగుతున్న కొండపల్లి గణేష్ సతీమణి సరితను గెలిపించాలని కోరారు.
విసుగు, విరామం లేకుండా తిరుగుతున్న అతన్ని చూసి ఓటర్లు ఆశ్చర్య పోతున్నారు. క్రమక్రమంగా అతనిపై అభిమానం పెంచుకొని అతని వైపు తిరుగుతున్నారు. అభ్యర్థులకు అర్థం కాని రీతిలో ఓటర్లను తన వైపుకు తిప్పుకుంటూ కొండపల్లి సరిత సాగుతున్న తీరు ఆకట్టుకుంటుంది. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా నేతలు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగిన హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారం చివరి రోజు తీసిన ర్యాలీ వార్డు ప్రజలను బాగా ఆకట్టుకుంది.. వార్డు ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని కాంగ్రెస్ అభ్యర్థిని కొండపల్లి సరిత గణేష్ అన్నారు. గతంలో తన వార్డును అభివృద్ధి చేసినట్లే 23వ వార్డులు కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. వార్డులో రహదారుల సమస్యలు, కాలువల సమస్యలు, ఇతర సమస్యలను పరిష్కరిస్తానని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు..

## నాచారం వెంకన్నకి వెండి తోరణం సమర్పణ

- ఖమ్మం వాస్తవ్యులు నారాయణ్ రెడ్డి దంపతుల భక్తి సేవ



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు ఫిబ్రవరి 09 2026:** మండల పరిధి నాచారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తి పరవశం నెలకొంది. ఖమ్మం వాస్తవ్యులు నారాయణ్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి ప్రత్యేక సేవగా వెండి తోరణాన్ని సమర్పించి, స్వామివారికి అలంకరించడం విశేషంగా నిలిచింది.
సుమారు 12 కిలోల వెండితో తయారైన ఈ తోరణం ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ. 45 లక్షల రూపాయలు వరకు ఉంటుందని సమాచారం. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులు వేదమంత్రాల మధ్య స్వామివారికి అలంకరణ చేశారు.
అలంకరణ అనంతరం స్వామివారు భక్తులకు దివ్య దర్శనం ఇవ్వగా, పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది.
నారాయణ్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ, స్వామివారి కృపతో ఈ సేవ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'లైన్స్ క్లబ్' బాసట.

- రూ. 24 వేల విలువైన బెంచీలు వితరణ...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,** దుమ్ముగూడెం మండలంలోని రామారావు పేట గ్రామం, ఒడ్డు గుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్స్ ఫ్యామిలీ లైన్స్ క్లబ్ సభ్యులు అండగా నిలిచారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ. 24,000 విలువైన బల్లలను (డెస్కులు) సోమవారం వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లైన్స్ క్లబ్ తమ వంతు సాయం అందించింది.ఈ బల్లల ఏర్పాటుతో విద్యార్థులు కింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతంగా పాఠాలు వినే అవకాశం కలిగింది.: మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను గుర్తించి, పిల్లల విద్యకు తోడ్పడుతున్న క్లబ్ సభ్యులను గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్స్ ఫ్యామిలీ మెంబర్ లు కమలా రాజశేఖర్, వనజ మోహనరావు, భారతి నారాయణ్ రావు, పవన్ సిద్దారెడ్డి, నరసింహా చారి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, జె .జ్యోతి, లైన్స్ క్లబ్ బాధ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అహ్మద్ ఖాన్ మాస్టర్ శిక్షణలో మెరిసిన శిష్యులు

- సరూర్‌నగర్ స్టేడియంలో 5 అంతర్జాతీయ స్థాయి కుంఫుకరాటేటైక్వాండో పోటీలు
- న్యూ పవర్ కుంపు కరాటే అకాడమీకి 19 బంగారు పతకాలు




**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 9:**సరూర్‌నగర్ స్టేడియం వేదికగా ఎన్ డి ఎఫ్ ఎం ఏ ఏ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 5 వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే & కుంపుటైక్వాండో ఛాంపియన్షిప్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొని కరాటే, కుంపు, టైక్వాండో విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.శారీరక దృఢత్వం, మానసిక క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి.ఈ పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ) శిక్షణలో తయారైన 19 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని, అందరూ ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ బంగారు పతకాలు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో న్యూ పవర్ అకాడమీ విద్యార్థులు సాధించిన విజయం షాద్‌నగర్‌కు గర్వకారణంగా నిలిచింది.శిష్యుల విజయం వెనుక గురువుల కఠిన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన, నిరంతర ప్రోత్సాహమే ప్రధాన కారణమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో కేవలం శక్తినే కాదు, ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, జీవన విలువలను పెంపొందిస్తాయి.నా విద్యార్థులు సాధించిన ఈ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు.న్యూ పవర్ అకాడమీ విద్యార్థుల ఈ ఘన విజయంతో షాద్‌నగర్ పేరు అంతర్జాతీయ స్థాయిలో అందుకోవడంతో ప్రముకులు అభినందించి శాలువాతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కుంపు విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటిన వారు హర్షిత్, ప్రేమ్ కుమార్, నిత్విక్, చెర్రీ, లక్కీ, అజ్మ, జన్యన , ఈషిక, గణేష్, కమల్ దత్తు, జితేందర్, విగ్నేష్, గౌతమ్ వీరందరూ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు అందుకున్నారు.

## జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాల అమలుపై కఠిన చర్యలు చేపట్టాలి.




- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,**జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం అందేలా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.
ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారాలపై సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలు, తయారీ కేంద్రాలు తప్పనిసరిగా ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాల యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆహార భద్రత తనిఖీ అధికారులను ఆదేశించారు.
ఆహార వ్యాపారం నిర్వహించే ప్రతి దుకాణదారుడికి అవసరమైన లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని, సంబంధిత శిక్షణ కేంద్రాల ద్వారా వారికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి నెల ఆసుపత్రుల్లో నమోదవుతున్న ఫుడ్ పాయిజన్ కేసులను గుర్తించి, వాటికి గల స్థానిక కారణాలను విశ్లేషించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. ఎక్కువగా ఎలాంటి ఆహార పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయో పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని తెలిపారు.
మొదటి దశలో జిల్లాలోని 5 అంగన్వాడీ కేంద్రాలు, 5 పాఠశాలలు, 5 ప్రభుత్వ/ప్రైవేట్ వసతి గృహాలను సందర్శించి, ఆహార భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆహార భద్రత అధికారులకు సూచించారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించే వారిపై ఎలాంటి ఉపశమనం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులు, వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సేంద్రియ ఉత్పత్తులు, మిల్లెట్స్ ఆధారిత ఆహారాల వినియోగాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆహార పదార్థాల్లో రసాయనాల సాంద్రతను గుర్తించేందుకు చేపట్టాల్సిన పరీక్షల విధానాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
రాబోయే శ్రీరామనవమి పండుగను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసే స్టాల్స్, హోటళ్ల యజమానులకు ఆహార భద్రత ప్రమాణాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రైవేట్ వసతి గృహాలు, ఇతర ఆహారం తయారు చేసే కేంద్రాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు విస్తృతంగా నాణ్యత తనిఖీలు చేపట్టాలని తెలిపారు. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యతను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఆహార భద్రత అధికారి శరత్, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మధువరం ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించాలి.

**జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను మైక్రో అబ్జర్వర్లు, ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ తెలిపారు.
ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు.
రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, చిన్న తప్పిదానికైనా అవకాశం లేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సందర్భంగా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు.
అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మీడియా రిపోర్టర్స్ పైన, వివక్ష, మండల ఎంపీడీఓ చిన్న రెడ్డి,



**పిబ్రవరి, 09 ( సీ కే న్యూస్) చేగుంట /**చేగుంట మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు ప్రజా సదస్సు కార్యక్రమానికి, మండల ఎంపీడీవో చెన్నారెడ్డి, తనకు నచ్చిన మీడియా వారికి మాత్రమే ఇంటిమేషన్ ఇవడం సారీ కాదు, హ రిపోర్టర్స్ పైన ఎందుకో అంత ప్రేమ చేగుంటలో జరిగిన సర్పంచ్ ల సమావేశం, ఉన్న విషయం కేవలం సీనియర్ లకే సమాచారం ఇచ్చి, వేరే మీడియ మిత్రులను అవమాన పరచడం ఏంటి, ఎలాంటి సమాచారం లేకుండా మీటింగ్ ముగించుకున్న తరువాత మీటింగ్ పోటోలు పంపుతున్నారు, ఈ వైనం చేగుంట ఎంపీడీవో చూపించారు, జూనియర్ రిపోర్టర్ పైన చూపిన కపటప్రేమ ఇది, మీలాంటి ఉన్నత స్థాయిలో ఉన్న వక్తులే విలేకరుల మిగతా వారు కదా, మాపైన చూపని మమకారం ఇక సమస్యలకు ఎలా చూపిస్తారు అని చేగుంట విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మీరు చేసే తప్పులను కప్పి పెట్టె వారే మీకు ముఖ్యం కావచ్చు కానీ మాకు అందరు సమానులే ఇక నైనా మీ వైఖరిని మారుకోవాలని వ్యక్తం పరుస్తునము,

## పేదింటి కలలు నెరవేర్చుతున్న ఇందిరమ్మ ప్రభుత్వం

చింతకానిలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబుల ప్రారంభం.....





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : పేదల సొంతింటి కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద చింతకాని మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల స్లాబుల పనులను గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభించారు.గ్రామానికి చెందిన ముప్పారపు వెంకాయమ్మ, రెడ్డెబోయిన పుష్పకాజ్యం వారి ఇందిరమ్మ ఇళ్ల స్లాబులకు పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల కలలను నెరవేర్చేందుకు, పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంతిల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోలా ఉమారాణి, కోలా నాగేశ్వరరావు, ఫటాన్ షబీర్ ఖాన్, గంగనబోయిన వెంకటేశ్వర్లు, కొప్పెరా కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ విజయరత్నం, దరిపల్లి వీరభద్రం, తూము కృష్ణ, పొనుగోటి భారతమ్మ, మేకల ప్రభాకర్, తూము పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,** ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమయ్ కుమార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితర అధికారుల సమక్షంలో ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి మరియు ముగ్గురు ఓపిఓలు చొప్పున ఎన్నికల సిబ్బందిని, అదనంగా 20 శాతం రిజర్వు సిబ్బందిని రాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించినట్లు తెలిపారు.

అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 42 మంది ప్రిసైడింగ్ అధికారులు, 126 మంది ఓపిఓలను కేటాయించినట్లు తెలిపారు.

ఇల్లందు మున్సిపల్ పరిధిలో మొత్తం 62 మంది ప్రిసైడింగ్ అధికారులు, 187 మంది ఓపిఓలను కేటాయించినట్లు వివరించారు.

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 241 మంది ప్రిసైడింగ్ అధికారులు, 723 మంది ఓపిఓలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.

మొత్తంగా జిల్లాలోని 288 పోలింగ్ కేంద్రాలకు గాను 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 864 మంది ఓపిఓలు కలిపి మొత్తం 1036 మంది ఎన్నికల అధికారులను కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు భూషి మహేష్ ను పరామర్శించిన టీ జె యు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్




**సి కె న్యూస్ రిపోర్టర్ షైక్ అజీజ్:** ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ ఇటీవల యాదగిరిగుట్టలో ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. అనంతరం విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ వారి ఆత్మీయ మిత్రులైన వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సీతయ్య ఆశయ సాధన కోసం కృషిచేయాలి

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య ధన్యజీవి అని సిపిఐ జాతీయ నమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య దశదిన కర్మ సోమవారం నాగిలిగొండ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సీతయ్య చిత్రవటానికి భాగం హేమంతరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ సీతయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కొరియర్ గా పనిచేశారని, బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి సీతయ్య పాత్ర ఎనలేనిదన్నారు. నేటి యువత సీతయ్య ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలే సీతయ్యకు మనం ఇచ్చే ఘన నివాళులన్నారు. సీతయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏనుగు గాంధీ రావి శివరామకృష్ణ తోట రామాంజనేయులు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపుడి రవి, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, చిన్నమండవ, బస్వాపురం, తిరుమలాపురం సర్పంచులు పర్చా రామచంద్రరావు, ఆవుల నర్సింహారావు, చాపలమడుగు వీరబాబు, సిపిఐ నాయకులు పదిమల వెంకటనర్సయ్య, కొల్లి రవికుమార్, తాళ్లూరి యాదగిరి, గుండ్ల బేబిరాణి, నాగిలిగొండ శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, బాబు, ముఖర్జీ, షేక్ హుస్సేన్, ఏపూరి నర్సయ్య బస్వాపురం ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు తదితరులు నివాళులర్పించారు.

## రూ. 4.76 కోట్ల గంజాయి కాల్చివేత..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలోని ఆరు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లోని 953 కేజీల గంజాయిని కాల్చివేతకు ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలు జారీ చేశారు.

ఈ మేరకు స్టేషన్లలో కేసుల వారిగా గంజాయిని ఒక దగ్గరకు చేర్చి మొత్తంగా 953 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదిత ఏడబ్ల్యూఎం కన్సంటింగ్ లిమిటేడ్ కాల్చివేత పరిశ్రమలో సోమవారం కాల్చివేశారు.

ఈ కంపెనీతల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ఉంది. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 4.76 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.

ఖమ్మం జిల్లాలోని ఖమ్మం 1 ఎక్సైజ్ స్టేషన్‌లో 9 కేసుల్లో 42 కేజీలు, ఖమ్మం -2 స్టేషన్‌లో5 కేసుల్లో 57 కేజీల, మధిర స్టేషన్‌లోని 7 కేసుల్లో 193 కేజీల, కొత్తగూడం జిల్లాలోని పాల్వంచ స్టేషన్‌లో 2 కేసుల్లో 114 కేజీలు, మణుగూర్ స్టేషన్‌లో ఒక కేసులో 21 కేజీలు, భద్రాచలం స్టేషన్‌లో 23 కేసుల్లో 625 కేజీల గంజాయిని కాల్చి వేసినట్లు డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

## RCM చర్చ్ ఆధ్వర్యంలో గుణదల మాత మహోత్సవం...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని నుండి నేరడ వెళ్ళు రహదారి లో ఉన్న తోట వద్ద =జవీ చర్చ్ ఆధ్వర్యంలో =జు౦. ఖీ=. శౌరి ఘనంగా ప్రార్ధన కూడిక నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమం లో పెద్దగోపతి చర్చ్ ఫాదర్ వాక్య పరిచర్య చేయడం జరిగింది. ఈ యొక్క ప్రార్ధన కూడికలో వివిధ గ్రామాల నుడి పాల్గొన్న ప్రజలు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## నర్సరీలోని విత్తనాలు నాటిన గ్రామ సర్పంచ్ .

**గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ..**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలోని నర్సరీలోహరితహారం కార్యక్రమం కింద చేపట్టిన నర్సరీల్లో మట్టితో నింపిన బ్యాగులు సిద్ధం చేసిన వాటిలో విత్తనాలు పెట్టి మొక్కలు పెంచాలని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకంగా వేసవి ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని కొబ్బరికాయ కొట్టి విత్తనాలు నాటారు సర్పంచ్ మాట్లాడుతూ మన పంచాయతీలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీల్లో 3 వేల మొక్కల పెంచే భాగంగా బ్యాగుల నింపిన వాటిలో రీల,వేప, మునగ , బొప్పాయి, సీతాఫలం, ఉసిరి, నిమ్మ, పొగడ, బహుని, కాడ్లంబ వంటి వివిధ రకాల విత్తనాలు కూలీలతో పెట్టించటం జరిగింది నర్సరీ, లో వేసవికాలం దృష్యా ఉదయం, సాయంత్రం మొక్కులకు నీరు పోయాలని ఆదేశించారు. గ్రామంలో ఖాళీ స్థలం ఉన్న ప్రతి చోటా మొక్కలు నాటాలని ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణకు వివరించారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని, తద్వారా గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమారాణి గోగుల నరసింహారావు బండి సైదులు గోదా రామారావు మడిపల్లి సైదులు, మడిపల్లి కోటయ్య సూర్నాకంటి రాములు, సూర్నాకంటివెంకయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!



- చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త!
- కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'

**సికె న్యూస్ ప్రతినిధి ఎదులాపురం**

"రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు. వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి గారు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది; జిల్లాలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి అమలు.

**: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల ప్రచారం 09-02-2026 సాయంత్రం 5.00 గంటలతో పూర్తిగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 209 ప్రకారం, నిశ్శబ్ద వ్యవధి సమయంలో ఎవరూ కూడా ఎన్నికలతో సంబంధం ఉన్న ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలను ఉద్దేశించి ఎన్నికల ప్రచార ప్రసంగాలు చేయడం, సినిమా, టెలివిజన్, ఇతర ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు మరియు సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.




అలాగే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకర్షిస్తూ ఎన్నికల ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిశ్శబ్ద వ్యవధి సమయంలో సోషల్ మీడియాలో ప్రసారం అయ్యే సందేశాలను నిశితంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

నిశ్శబ్ద వ్యవధి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం జారీ చేసిన సూచనలు, ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసీసీ బృందాలు మరియు పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ కేంద్రాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.

## ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా దోమల మందు కొట్టిస్తున్న గ్రామ సర్పంచ్ .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో సోమవారం రాత్రి 7 గంటలకు సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఆధ్వర్యంలో వీధుల వారీగా దోమల మందు ఫాగింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు, చాపల మడుగు సైదులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన సర్పంచ్ వీరభద్రం దంపతులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.గాంధీనగర్ గ్రామంలో చింతల నరసింహారావు గోపమ్మల కుమారుడు చైతన్య కుమార్ మరియు మౌనికల వివాహ రిసెప్షన్ సందర్భంగా గ్రామ సర్పంచి శ్రీ ఓర్సు వీరభద్రం వారి సతీమణి రమాదేవి , వారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలు బహూకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ లింగం రాంబాబు గ్రామ ఉపసర్పంచ్ వంగూరు రమేష్ దంపతులు, రిటైర్డ్ మిలట్రీ మెన్ శ్రీ గునిగంటి వీరస్వామి , గ్రామ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ పెనుగొండ వెంకన్న పులిపాటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు


## సీతయ్య దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నేతలు.

కిలారు మనోహర్,కూరపాటి కిషోర్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాన:-సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య దశదిన కర్మ సోమవారం నాగిలిగొండ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సీతయ్య చిత్రపటానికి కిలారు మనోహర్,కూరపాటికిషోర్,కన్నెబోయిన సీతారామయ్య,షేక్ జానిమియా,ఆడెపు శ్యామ్,లగడపాటి సాయి,బండి ప్రసాద్,ఆకాష్,పిన్నం బ్రహ్మ చారి పూలమాల వేసి నివాళు లర్పించారు.

## మన వార్డు మన అభివృద్ధి.



సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 9.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బోనగిరి మున్సిపల్ ఎన్నికలు 11వ వార్డు అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గంజి శ్రీవాణి ప్రచారంలో భాగంగా ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ.
11 వ వార్డు అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం 11వ వార్డు కు కావలసిన సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే ద్వారా తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని.
చేయి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని.
మీడియా ద్వారా మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇన్చార్జి జక్కజంగారెడ్డి సిలుగురు సత్తిరెడ్డి మరియు గ్రామ పెద్దలు నాయకులు అంజిరెడ్డి బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి నరసింహ కౌకుంట్ల శ్రీనివాస్ పి గణేష్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ యూత్ ప్రెసిడెంట్ బండి గోపాల్ తదితరులు మరియు 11వ వార్డు అభ్యర్థి గెలుపు ప్రచారానికి విలువేర్తి గ్రామ నాయకులు ఈ ఈప్రచారంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు....

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , సాధారణ ఎన్నికల పరిశీలకులు అమోయ్ కుమార్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి లతో కలిసి పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఇల్లందు మున్సిపాలిటీ అశ్వరావుపేట మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.
ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు.
100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించా మన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**



సికె న్యూస్ ప్రతినిధి (ఖమ్మం, ఫిబ్రవరి- 10:మునిసిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు ఈ నెల 11 (పోలింగ్ రోజున) వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న పోలింగ్ జరిగే ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ పరిధి ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు ఫిబ్రవరి 10న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మునిసిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం...

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని కలెక్టర్ అన్నారు.ఫిబ్రవరి 9న సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు వారి ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 295 పోలింగ్ అధికారులు, 295 ఏపీఓ, 910 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 26 మంది జోనల్ అధికారులు, 38 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 12 వీఎస్ టీ, 12 వీవీటి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏ ఇఓ లు, 10 అకౌంటింగ్బృందాలు ఏర్పాటుచేశామన్నారు. వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 35 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 56 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ కి పెద్ద తండా లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర మున్సిపాలిటీకి ఖాజీపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వైరా మున్సిపాలిటీకి వైరాలోని వెటర్నరీ ఆసుపత్రి, సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సత్తుపల్లి మునిసిపాలిటీ లో 28830, మధిర లో 25679, వైరా లో 24689, ఎదులాపురం లో 45256, కల్లూరు మునిసిపాలిటీ లో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. పోలింగ్ నిర్వహణకు సత్తుపల్లి లో 47, మధిరలో 44, వైరాలో 41, ఎదులాపురం లో 69, కల్లూరు లలో 40 మొత్తంగా 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.



## జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సాయి రామ్ హాస్పిటల్స్ వారి సహకారం తో నాగులవంచ లో నిర్వహణ**

సి కె న్యూస్ ప్రతినిధి:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో, నాగులవంచ గ్రామంలోని , గ్రామ పంచాయతీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, నాగులవంచ గ్రామంలో మరియు ఖమ్మం రూరల్ ఖమ్మం నందు ఉచిత వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు నిర్వహించనున్నట్టు జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ నిర్వాహకులు ఓ ప్రకటన లో తెలిపారు ఈ ఉచ్ఛిత వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సకాలంలో హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సాధారణ ఎన్నికల పరిశీలకులు పవన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో 5 మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు.100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించా మన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి
- ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**

ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన గోడ పత్రికలను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాల గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం మనం అధికంగా ఫోన్ ద్వారా లావాదేవీలు చేస్తున్నామని, సైబర్ నేరగాళ్ళు మన ఫోన్ నుంచి సమాచారం సేకరించి బ్యాంకులో ఉన్న డబ్బును దోచే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రముఖ వైద్యులు, వ్యాపార వేత్తలు కూడా సైబర్ మోసాలకు గురయ్యారని అన్నారు. మన ఫోన్ పాస్ వర్డ్ 6 నెలలకు ఒకసారి మారుస్తూ ఉండాలని, ముఖ్యమైన ఖాతాలకు తప్పనిసరిగా 2 ఫ్యాక్టర్ అతెంటికేషన్ పెట్టాలని, కె.వై.సి. వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఎం.ఎస్. లో వచ్చే ఫ్రాడ్ లింకులను మనం క్లిక్ చేయవద్దని, ఫోన్ కాల్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టి.పి, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికి ఇవ్వవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద మెసెజ్ చేస్తూ డబ్బులు అడుగుతూ మోసం చేస్తున్నారని, మనం ఒకరికి డబ్బులు పంపే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలని అన్నారు. ఫోన్ లో అడ్డమైన యాప్ లను డౌన్ లోడ్ చేయవద్దని, యాప్ లకు అనుమతులు ఇచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మన కుటుంబానికి ఎటువంటి భీమా తీసుకోవాలి, మనం పెట్టుబడులు పెట్టే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మన ఇంటిలో ఉన్న వృద్ధులను కూడా సైబర్ నేరాల పట్ల జాగృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, ఎల్డిఎం ఏ. రవిప్రసాద్, టిజిబి రీజనల్ మేనేజర్ ఏ. ప్రసన్న కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీ రామ్ బరన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే మెరుగైన జీవనం పొందవచ్చు....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని మెరుగైన జీవనం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువికెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించడం చాలా కీలకమని, ప్రాథమిక దశ దాటితే ఆరోగ్య పరిస్థితి విషమం అవుతుందని అన్నారు. కలెక్టరేట్ లో 30 సంవత్సరాలకు పైగా వయస్సు ఉన్న ప్రభుత్వ మహిళ అధికారులు, ఉద్యోగులకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేసేందుకు క్యాంప్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారికి కలెక్టర్ సూచించారు. క్యాన్సర్ లేటుగా గుర్తించి చికిత్స పొంది మనం బ్రతికినప్పటికీ మన లైఫ్ స్టైల్ లో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని కలెక్టర్ తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ యంత్రాలను అందించిన యువికెన్ ఫౌండేషన్ కు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఆరోగ్య మహిళ శిబిరాలలో మహిళలను స్క్రీన్ చేసి అనుమానితులుగా ఉన్న వారికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధిని గుర్తించిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువికెన్ ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ డాక్టర్ షహనాజ్ భాను మాట్లాడుతూ స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ లో భాగంగా గత ఒకటిన్నర సంవత్సరాలుగా దేశంలోని వివిధ ప్రాంతాలలో యువికెన్ ఫౌండేషన్ తరపున కేన్సర్ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 4 పి.హెచ్.సి. ల పరిధిలో 14 వేల మంది మహిళలకు స్క్రీన్ చేసి 200 మంది అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు చేస్తే ఇద్దరికీ బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ జరిగిందని అన్నారు. బ్రెస్ట్ కేన్సర్ ను చెక్ చేసే యంత్రాన్ని నేడు జిల్లా యంత్రాంగానికి అప్పగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. రామారావు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డా. చందునాయక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల విధుల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ కేంద్రంను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి
- ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఫిబ్రవరి 11న జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్, పెద్దతండాలోని ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ సెంటర్ల లను కలెక్టర్ అనుదీప్ తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిబ్రవరి 10న ఎన్నికల సిబ్బంది అందించే సామాగ్రి పంపిణీకి ముందస్తు ప్రక్రియనుపై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా విధంగా వాహనాల ఏర్పాట్లుతో రూట్ ఆఫీసర్లు భాధ్యత వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటూ, సమయానికి అనుగుణంగా సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పెద్ద మున్సిపాలిటీ అయిన ఏదులాపురం నందు ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్స్ సీలింగ్, స్టాంగ్ రూం సెంటర్ కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే ఉండేలాగా చర్యలు చేపట్టాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాంగ్ రూం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రిటర్నింగ్ అధికారి నవీన్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దారు రాంప్రసాద్, ఎంపీడివో లు సురేందర్, ఎర్రయ్య, మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను.

**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 9.**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి మున్సిపాలిటీ 23వ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బర్రె జాంగిర్ పూజిత ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడినారు.

ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ మన వార్డు మన బాధ్యత వార్డుకు సంబంధించిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రతి ఓటర్లకు అందే విధంగా వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని.

ఎమ్మెల్యే ద్వారా నిధులు తెచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఓటర్లును కలుసుకుంటూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం భారీగా 500 మంది మహిళలతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పలుసం సతీష్ గౌడ్ జిల్లా నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ కల్తీ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా శిక్ష తప్పదు యార్లగడ్డ

**తిరుపతి, సీ కే న్యూస్ పిబ్రవరి 09:** సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన 'సంకల్ప యాత్ర' సోమవారం నాటికి తిరుపతికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బండ్ల గణేష్ రాత్రి కి అలిపిరిలో బస చేసి, మంగళవారం ఉదయం మెట్ల మార్గం ద్వారా తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించు కోనున్నారు. ఆ పై తన యాత్రను ముగిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ టీటీడీ లడ్డూ కల్తీ అంశం పై సంచలన వ్యాఖ్యలు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లోని పెద్దలకు తెలియకుండా ఇలాంటి కల్తీ జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అప్పటి టీటీడీ బోర్డు కూడా దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. వంద కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఆవులు బంగ్లాదేశ్‌కు తరలిపోయాయని సంచలన ఆరోపణలు చేశారు. టీటీడీకి అవసర మైన నెయ్యి కోసం తగినన్ని ఆవులను వృద్ధి చేయాలని ఆయన సూచించారు. వైసిపి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నప్పటికీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వారు డైవర్ట్ అవ్వరని పేర్కొన్నారు. అప్పటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ఆస్తుల పై కూడా విచారణ జరపాలని ఒక భక్తుడిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. టీటీడీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, అక్కడ కేవలం హిందువులే ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాగే వైసిపి నాయకులకు తెలుగు భాష నేర్పించాలని, బూతులు మాట్లాడే వారిని జైల్లో పెట్టేలా చట్టాలు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు.








# గెలుపు అంచుల్లో కొండపల్లి సరిత గణేష్

- వార్డు ప్రజల నుంచి ప్రచారానికి భారీ స్పందన..
- కాంగ్రెస్ గెలిచే స్థానాలలో ఈ స్థానానిదే అగ్రస్థానం
- ఇల్లందు మున్సిపాల్ లో 23 వ వార్డును అద్భుత వార్డుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తా... కొండపల్లి సరిత గణేష్
- గత పాలకులు 23 వ వార్డును పట్టించుకున్న పాపాన పోలేదు...
- అడిగిన అన్ని పనులు చేయకుంటే నిలదీయండి...
- మెండుగా మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే కోరం అండదండలు




సి కె న్యూస్ ప్రతినిధి వార్డు కాని వార్డులోకి వచ్చారు .. ఏం చేస్తారు లే.. అనుకున్నారు.. కానీ చాప కింద నీరులా మొదలయ్యారు ఇప్పుడు ఏకంగా పొంగుతున్న యేరులా మారారు పట్టణంలోని 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని కొండపల్లి సరిత దూకుడు ఇది. ఒక్క క్షణం కూడా విరామం లేకుండా ఇంటింటికి వెళుతూ, ప్రతి ఓటరును ప్రేమగా పలకరిస్తూ ముందుకు సాగారు కొండపల్లి సరితగణేష్ విసుగు, విరామం లేకుండా తిరుగుతున్న దంపతులను చూసి ఓటర్లు ఆశ్చర్య పోతున్నారు. క్రమక్రమంగా ఆమెపై అభిమానం పెంచుకొని అమే వైపు మొగ్గు చూపుతున్నారు ఓటర్లు అభ్యర్థులకు అర్థం కాని రీతిలో ఓటర్లను తన వైపుకు తిప్పుకుంటూ కొండపల్లి సరిత సాగుతున్న తీరు ఓటర్లకు ఆకట్టుకుంటుంది. వారం రోజులుగా సాగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా నేతలు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారం చివరి రోజు తీసిన ర్యాలీ వార్డు ప్రజలను బాగా ఆకట్టుకుంది..







## కొండపల్లి సరిత విజయం అభివృద్ధికి చక్కని అవకాశం

ఇల్లందు పట్టణంలో ఎంతో చరిత్ర కలిగిన 23 వ వార్డు అభివృద్ధికి ఈ మున్సిపల్ ఎన్నికలు అవకాశం గా మారనున్నాయి. విద్యావంతురాలు గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్గా పనిచేసిన కొండపల్లి సరిత 23వ వార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీర్వాదంతో పోటీ చేస్తున్న నేపథ్యంలో వార్డు ప్రజల్లోనూ అభివృద్ధి ఆశలు చిగురిస్తున్నాయి. స్థానికంగా నెలకొన్న సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన సరిత విజయం 23వ వార్డు అభివృద్ధికి బాటలు వేయనుంది. ఈసారి ఎన్నికల్లో ఇల్లందులోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా 23వ వార్డు ప్రజల తీర్పు చారిత్రాత్మకం కానుంది. యువత మహిళలు మేధావుల్లో సైతం రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధి ధ్యేయం కోసం మేమున్నాం అండగా అంటూ కొండపల్లి సరితకు అడుగడుగున నీరాజనం పలికారు.

వార్డు ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని కాంగ్రెస్ అభ్యర్థిని కొండపల్లి సరిత గణేష్ అన్నారు. గతంలో తన వార్డును అభివృద్ధి చేసినట్లే 23వ వార్డులు కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానాని ఈ సందర్భంగా వెల్లడించారు. వార్డులో రహదారుల సమస్యలు, కాలువల సమస్యలు, ఇతర సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు..



## మార్పు కోసం.. మన ఇంటి ఆడబిడ్డ కోసం!

23వ వార్డు మరియు 24వ ఏరియా అంటే కేవలం ఒక ప్రాంతం కాదు.. అది మన ఇల్లు. మరి మన ఇంటి సమస్యలు తీరాలన్నా, మన గల్లీలు బాగుండాలన్నా మన బాధ తెలిసిన వారు అధికారంలో ఉండాలని అందుకే మన వార్డు అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మన సరిత అక్క మన వార్డు కోరుకుంటున్న మార్పు కావాలన్న అభివృద్ధి అంటే రోడ్లు మాత్రమే కాదు, ప్రతి గల్లీలో పారిశుధ్యం మెరుగుపరచడం మరియు దోమల నివారణే లక్ష్యంగా ప్రశ్నించే గొంతుక మున్సిపల్ కౌన్సిల్లో మన వార్డు తరపున రాజీ పడకుండా పోరాడి నిధులు తీసుకురాగల ధైర్యం సరిత అక్కకు ఉందని.పేదల సంక్షేమం కొరకు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ప్రభుత్వ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా మీకు అందేలా చేరే బాధ్యత తీసుకుంటానని. రక్షణ మరియు భద్రత వార్డులో మహిళల రక్షణ కోసం ప్రతి సెంటర్లో సిసి కెమెరాలు, రాత్రి వేళల్లో మెరుగైన లైటింగ్ సౌకర్యం కల్పిస్తానాని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధిని చేసి చూపిస్తా అన్నారు



## ఫెస్టివ్ గ్రేస్: ప్రగ్యా యొక్క టైమ్‌లెస్ చార్మ్



# అసలైన మహిళామణిని తట్టి లేపుతోన్న తాప్సీ!



స్టార్ హీరోయిన్ ఓ సినిమాకు సైన్ చేసిందంటే కోట్ల రూపాయలు ఖాతాలో జమ అవుతాయి. ఏ నటికి జయాపజయాలతో సంబంధం ఉండదు. సినిమాకు నష్టం వచ్చినా? లాభం వచ్చినా? భరించాల్సింది నిర్మాత మాత్రమే. అందులోనూ నేటి జనరేషన్ హీరోయిన్లలో నిర్మాత లాభాల గురించి ఆలోచించే హీరోయిన్లను వేళ్ల మీద లెక్కపెట్టవొచ్చు. సినిమా సక్సెస్ ని ..ఫెయిల్యూర్ ని బాధ్యతగా తీసుకునేది అతికొద్ది మందే. సినిమాలపై..పోషించే పాత్రల పై ఎంత ఫ్యాషన్ ఉన్నా? అప్పు డప్పుడు తమ అధీనంలో లేకుండానే కొన్ని తప్పిదాలు జరిగిపోతుంటాయి.కానీ ఇలాంటి చిన్నపాటి తప్పిదాలు గానీ, పారితోషికం ఆశించి గానీ, ఏ రోజు పనిచేయలేదంటోంది తాప్సీ. ఇండస్ట్రీలో ఎదురైన అనుభవాల నుంచి తాను తెలుసుకున్న విషయాలను అమ్మడు పంచుకుంది. పరాజయాలు , మనో వేదనలు ఎదురైన తర్వాతే ఏ దారిలో నడవాలో తెలుసుకున్నట్లు పేర్కొంది. మనసు పూర్తిగా ఏకీభవించిన చిత్రాల్లో ఉత్తమంగా రాణించగలనని .. అలాంటి కథలే ప్రేక్షకులకు బలంగా కనెక్ట్ అవుతాయని గ్రహించానంది.అప్పటి నుంచి తన అంతరాత్మ చెప్పినట్లే వింటున్నానంది. బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకోవాలంటే ఇప్పటికే చాలా సినిమాల్లో నటించి కోట్ల రూపాయలు వెనకేసేదాన్ని అంది.తనలోని నటనా సామర్థ్యం పెంచే పాత్రలపైనే దృష్టి పెట్టి పని చేస్తున్నానంది. ఎవరు నడవని కొత్త మార్గంలో నడవాలనుకుంటున్నానంది. రిస్క్ ఉన్నా సరే తీసుకోవడానికి తానెప్పుడు సిద్దంగానే ఉంటానంది. తనలో ఉన్న అస లైన స్త్రీకి నచ్చే చిత్రాల్లో మాత్రమే పని చేస్తానంది. జీవితం పట్ల తన దృక్పధం చాలా వరకూ ఓ మహిళా కోణం నుంచే ఉంటుందంది. ఇవన్నీ ఎన్నో వైఫల్యాల తర్వాత వచ్చిన అనుభవాలుగా పేర్కొంది. కెరీర్ ఆరంభంలో ఉన్న త స్థానానికి చేరుకోవా లంటే ఎంచుకున్న పాత్రలే ఆస్థానంలో కూర్చోబెడతాయని కొందరు చెప్పారంది.కానీ వాటిలో చాలా వరకూ తాను చేసిన ఏ పాత్రలు వర్కౌట్ అవ్వలేదంది. అందుకు కారణం తన జడ్జిమెంట్ కంటే ఇతరులు జడ్జిమెంట్ కి ప్రాధాన్యం ఇవ్వడం ఓ కారణమంది. అప్పటి నుంచి వేరే వాళ్ల మాటలు వినకుండా సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అలా కథల ఎంపిక మొదలు పెట్టి నాటి నుంచి కెరీర్ లో మార్పు మొదలైందని తెలిపింది. అలాగే ట్రెండ్ గురించి ఎప్పుడూ పట్టించుకోనంది. ట్రెండ్ అన్నది కొన్ని నెలల పాటే కొనసాగు తుందని..ఆ తర్వాత మరో కొత్త ట్రెండ్ మొదలవుతుందంది. ఇలా ట్రెండ్ పట్టుకుని సినిమాలు చేయడం అన్నది దండగ అనేసింది తాప్సీ.

## ఫ్యాషన్ ప్రియులు దేవియాని శర్మ శైలిని మిస్ చేయకూడదు



# ఒక్క సెల్ఫీ.. హీట్ పెంచిన త్రిధ!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది అందాల భామ త్రిధా చౌదరి. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా పోస్ట్ చేసిన ఒక సెల్ఫీ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తన గ్లామర్‌తో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తున్న త్రిధా, ఈ ఒక్క ఫోటోతో మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఆమె కెరీర్ విశేషాలు మరియు ఈ వైరల్ ఫోటో వెనుక ఉన్న ముచ్చట్లు ఇప్పుడు చూద్దాం.

**టాలీవుడ్ ఎంట్రీ నుంచి గ్లోబల్ రీచ్ వరకు:**

త్రిధా చౌదరి కెరీర్ మన టాలీవుడ్‌లో ఎంతో సాఫ్ట్‌గా మొదలైంది. నిఖిల్ హీరోగా వచ్చిన 'సూర్య వర్సెస్ సూర్య' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ బెంగాలీ భామ, తన క్యూట్ లుక్స్‌తో మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసినా, ఆమెకు అసలైన బ్రేక్ ఇచ్చింది మాత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్. 'ఆశ్రమ్' వంటి వెబ్ సిరీస్‌లలో బోల్డ్ పెర్ఫార్మెన్స్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా, తన గ్లామర్ యాంగిల్‌ను కూడా పరిచయం చేసింది. నేడు సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకున్న త్రిధా, ఫోటోషూట్‌ల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా ట్రెండ్ సెట్ చేస్తోంది.

**హీట్ పెంచుతున్న లేటెస్ట్ సెల్ఫీ విశేషాలు:**

త్రిధా చౌదరి సోషల్ మీడియా ఖాతాలను గమనిస్తే ఆమె ఎంత కాన్ఫిడెంట్‌గా ఉంటుందో అర్థమవుతుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఒక సెల్ఫీలో తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ అవాక్కయ్యేలా చేసింది. మిర్రర్ సెల్ఫీ అయినా లేదా క్యాజువల్ క్లిక్ అయినా, అందులో త్రిధా వొంపుసొంపులు హైలైట్ అయ్యేలా జాగ్రత్త పడుతుంది. ఈ ఫోటోలో ఆమె చూపులు, స్టైలిష్ అవుట్‌ఫిట్ నెటిజన్లను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. దీంతో "టెంపరేచర్ పెంచేస్తున్నావ్ త్రిధా" అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, తన ఫిట్‌నెస్ విషయంలో కూడా త్రిధా తీసుకునే జాగ్రత్తలు ఈ ఫోటోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.త్రిధా మార్క్ ఫ్యాషన్ వారసత్వం: త్రిధా చౌదరి అంటే కేవలం ఒక నటి మాత్రమే కాదు, నేటి తరం యువతకు ఒక ఫ్యాషన్ ఐకాన్. ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో ప్రయోగాలు చేస్తూ, తన కెరీర్‌ను విభిన్నంగా మలుచుకుంటోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు, మ్యూజిక్ వీడియోలతో బిజీగా గడుపుతున్న ఈ బ్యూటీ, సోషల్ మీడియాను ఎలా వాడుకోవాలో బాగా తెలిసిన నటి. ఇప్పుడు వైరల్ అవుతున్న ఈ ఒక్క సెల్ఫీ ఆమె క్రేజ్‌ను మరోసారి నిరూపించింది. రాబోయే రోజుల్లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో ఆమె మెప్పించాలని, తన గ్లామర్‌తో బాక్సాఫీస్ వద్ద కూడా హీట్ పెంచాలని కోరుకుందాం.